క్లుప్తంగా

ఆస్పత్రిని సందర్శించిన జిల్లా వైద్యాధికారి



ఊట్కూరు: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్యాధికారి జయచంద్రమోహన్ సందర్శించారు. ఆస్పత్రిలో రికార్డులను తనిఖీ చేసి మందుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులకు, బాలింతలకు అందిస్తున్న సేవలను తెలుసుకొని పలు సూచనలు చేశారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో డాక్టర్ సంతోషి, వైద్య సిబ్బంది గోవిందమ్మ, విజయ్‌కుమార్, నర్సింహులు, కవిత తదితరులు పాల్గొన్నారు.

పండిత్ పోస్టులు భర్తీ చేయాలి



నారాయణపేట రూరల్: జిల్లాలో మిగిలిపోయిన భాషోపాధ్యాయ పోస్టులను పదోన్నతి ప్రకారం భర్తీ చేయాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం డీఈఓ గోవిందరాజును కలిసి వినతిపత్రం అందించి మాట్లాడారు. ఉన్నత పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పోస్టులు లేని చోట కొత్తవి మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో యశ్వంత్, లక్ష్మీకాంత్, సుదీర్, నర్సింగ్, నగేష్, మహేష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు విద్యార్థులు



మద్దూరు: రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటప్ప తెలిపారు. జిల్లా కేంద్రంలో పతాంజలి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన యోగా పోటీల్లో అండర్ -14 విభాగంలో పాఠశాలకు చెందిన సాయి, వెంకటలక్ష్మి, గాయత్రి, హారికలు, అండర్ 50 విభాగంలో ఉపాధ్యాయుడు సూర్యప్రకాష్ ఎంపికైనట్లు పేర్కొన్నారు. వారికి పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఆదిలాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయిలో పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు.

సీసీ కెమెరాలు అత్యవసరమే



నర్వ: నేడు జరుగుతున్న, ఆకృత్యాలు, చోరీలు, ఇతర సంఘటనలు నిరోధించేందుకు సీసీ కెమెరాలు ఎంతో అత్యవసరమని తహసీల్దార్ మల్లారెడ్డి అన్నారు. సోమవారం 1998–99 పదో తరగతి పూర్వ విద్యార్థుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను నర్వ ఉన్నత పాఠశాలలో ఆయన రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. పూర్వ విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనువాసులు, హెచ్‌ఎం మధుసూదన్, పూర్వ విద్యార్థులు వీరేందర్‌కుమార్, రఫీ, మహేష్, రాఘవేందర్‌రెడ్డి, సతీష్‌గౌడ్, బాల్‌రాజు పాల్గొన్నారు.

నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు



మాగనూర్: పశువులు రోగాల బారిన పడకుండా ఉండేందుకు పశువుల కాపరులు బ్లూ టంగ్(నీలి నాలుక, మూతివాపు) నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి వి.నరేందర్ సూచించారు. సోమవారం వడ్వాట్ గ్రామంలో గొర్రెలకు నీలి నాలుక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ముందు జాగ్రత్తగా పశువుల కాపరులు జీవాలకు బ్లూ టంగ్ వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలన్నారు.

విద్యార్థులకు పలకల పంపిణీ



మక్తల్: మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీలో విద్యార్థులకు సోమవారం కాంగ్రెస్ నాయకులు పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నర్సింహ, బీంసేన్, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.



అవుసలోనిపల్లి శివారులో లోతట్టు కల్వర్టుపై పారుతున్న వరదనీరు (ఫైల్)



పగిడిమారి గ్రామ శివారులో లోతట్టు కల్వర్టు

మరమ్మతుకు నోచుకోని కల్వర్టులు

- ప్రతిఏటా వర్షాకాలంలో రోడ్లపై పారుతున్న వరదనీరు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

ఊట్కూర్: మండలంలో కల్వర్టులు శిథిలావస్థకు చేరాయి. దశాబ్దాల నాటివి కావడంతో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. వర్షాకాలంలో భారీ వర్షాలకు కల్వర్టుపై వరదనీరు పారడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. కల్వర్టుపై గుంతలు, పగుళ్లు ఏర్పడడంతో వాహనదారులు భయం భయంగా ప్రయాణిస్తున్నారు. గతేడాది వర్షాకాలంలో ఊట్కూర్ పెద్ద చెరువు అలుగుపారింది. దీంతో గ్రామ శివారులోని బిడ్జి (పూల్)పై వరద నీరు పారింది. ఊట్కూర్–నారాయణపేటకు రాకపోకలు నిలిచాయి. వరదనీరు పారడంతో బిడ్జి దెబ్బతిన్నది. అధికారులు నామమాత్రంగా



పులిమామిడి గ్రామ శివారులో చెరువుకట్ట కింద రోడ్డు మలుపు

మరమ్మతు చేసి వదిలేశారు. పులిమామిడి గ్రామ శివారులో చెరువు సమీపంలో కల్వర్టు లోతట్టు ప్రాంతంలో ఉండడంతో వరద నీరు వారం రోజుల పాటు పారింది. అవులోనిపల్లి, మల్లేపల్లి, అమీన్‌పూర్, బిజ్వార్, పగిడిమారి, సామనూర్ తదితర

నిధులు మంజూరైతే పనులు చేపడతాం..

రహదారులపై లోతట్టు ప్రాంతంలో ఉన్న కల్వర్టులకు మరమ్మతు చేపట్టేందుకు నిధుల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే కల్వర్టుల మరమ్మతు పనులు చేపడతాం.
– అజయ్ కుమార్, ఏఈ

గ్రామాల సమీపంలో కల్వర్టులు లోతట్టు ప్రాంతంలో ఉండడంతో వర్షాకాలంలో రోడ్లపై వరదనీరు పారుతున్నాయి. దీంతో ఆయా గ్రామాలకు వరద నీరు తగ్గే వరకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. అధికారులు స్పందించి లోతట్టు ప్రాంతాలలో కల్వర్టులను నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

చంద్రవంచలో ట్రెయినీ కలెక్టర్ తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న ట్రెయినీ కలెక్టర్ ప్రణయ్

కోస్గి రూరల్: గ్రామ పంచాయతీ నిర్వహణ, వాటి పనితీరుపై అవగాహన నిమిత్తం నారాయణపేట జిల్లాకు కేటాయించిన ట్రెయినీ కలెక్టర్ ప్రణయ్ మండలంలోని చంద్రవంచ గ్రామానికి సోమవారం ఎంపిక చేసినట్లు ఎంపీడీఓ శ్రీధర్ తెలిపారు. ఆగస్టు 4 నుంచి 10 తేదీ వరకు పంచాయతీ పరిధిలోని అడ్మినిస్ట్రేషన్, అంగన్‌వాడీ, ఆశా వర్కల పనితీరు, గ్రామ పంచాయతీ కార్మికులపని, ఆరోగ్యం, ఆర్‌డబ్ల్యూఎస్, బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల జనాభా, పాఠశాలలు వాటి నిర్వహణ, తదితర అంశాలపై తెలుసుకుంటారని పేర్కొన్నారు. ట్రెయినీ కలెక్టర్ మొదటి రోజు గ్రామ పంచాయతీలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. అంతకు ముందు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి పూలబొకె, శాలువాతో సత్కరించారు. గ్రామానికి ట్రెయినీ కలెక్టర్‌ను ఎంపిక చేయడం హర్షనీయమన్నారు. పంచాయతీ కార్యదర్శి సునిత, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో వసతులు కల్పించాలి



డిప్యూటీ సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్న పీవైఎల్ నాయకులు

నారయణపేట టౌన్: నారాయణపేట పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని గడ్డమీది అప్పంపల్లి దగ్గరకు తరలించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అక్కడ వారికి పూర్తి స్థాయి వసతులు కల్పించాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిసి ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి వసతులపై ఆరా తీశారు. ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆదిత్యతో మాట్లాడారు. ఆస్పత్రి పట్టణం నుంచి దూరంగా ఉండటంతో రోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, వారికి రవాణా, అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. రోగులకు నీటి సదుపాయం కల్పించాలన్నారు. ఓపీ కేంద్రం ఒకటే ఉండటంతో ప్రజలు లైన్‌లో నిలబడి ఇబ్బంది పడుతున్నారని, ఇంకో ఓపీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలి



అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మక్తల్: మక్తల్, మాగనూర్ మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మక్తల్ ప్రభుత్వ కళాశాలల్లో 500 మంది విద్యార్థులు ఉన్నారని, ఉన్నత విద్యకోసం ఇతర గ్రామాల నుంచి వస్తున్నారన్నారు. పాత భవనం స్లాబ్ ఎప్పుడు కూలుతుందోనని భయాందోళనలో ఉన్నారు. బాలికలు 300 మంది ఉండగా, మూడు మూత్రశాలలు మాత్రమే ఉన్నాయని, బాలురకు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉర్దూ మీడియం, ఒకేషనల్ తరగతులకు సరిపడ బెంచీలు లేవన్నారు. విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చరణ్ పాల్గొన్నారు.

రోగులకు కంటి వైద్య పరీక్షలు



మక్తల్‌లో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

మక్తల్: పట్టణంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ బీమా అధ్యక్షుడు సత్యఆంజనేయులు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం సోమవారం విజయవంతం నిర్వహించారు. ప్రోగ్రాం చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు సహకారంతో 100 మంది రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో కంటి ఆపరేషన్ కోసం 30మంది కంటి పొరల సమస్య ఉందని, ఆపరేషన్ కోసం ఎనుగొండ కందూర్ రాంరెడ్డి కంటి ఆస్పత్రికి వాహనంలో తరలించారు. కంటి పరీక్షలు చేసిన వారికి ఉచితంగా మందులు అందజేశారు. మక్తల్ లయన్స్ క్లబ్ నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. కార్యక్రమంలో కార్యదర్శి అంజన్‌ప్రసాద్, కోశాధికారి అడెం సత్యనారాయణ, డాక్టర్ మణికంఠ, అంబదాస్, పృథ్వీరాజ్, ప్రమోద్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవనం ఖాళీ చేయాలని ఫిర్యాదు



ఏఓకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

దామరగిద్ద: మండలంలోని క్యాతన్‌పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో పంచాయతీ సేవల నిర్వహణకు తొలగించాలంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏఓ జయసుధకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 19 నెలలుగా పంచాయతీ సేవలను పాఠశాల తరగతి గదుల్లో నిర్వహించడంతో విద్యార్థులు గదుల కొరతతో అసౌకర్యాల మధ్య చదువులు కొనసాగిస్తున్నారన్నారు. పాఠశాల ప్రారంభమై 3 నెలలు గడుస్తున్నా తరగతి గదులను ఖాళీ చేయడం లేదన్నారు. అధికారులు చొరవ తీసుకొని భవనాన్ని తరలించి విద్యార్థులకు సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్, అధ్యక్షుడు భానుప్రసాద్, అశోక్ ఉన్నారు.

ఆత్మీయ భరోసా ఇవ్వాలి

ధన్వాద: రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు అందజేయాలని సోమవారం కార్యదర్శి అనితకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. మండలంలోని పాతపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు ర్యాలీగా పంచాయతీ కార్యాలయానికి వచ్చి ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఒక్కొక్కరికి రూ.12 వేలు వెంటనే



కార్యదర్శికి వినతి పత్రం ఇస్తున్న గ్రామస్తులు

తమ ఖాతాలో జమ చేయాలని కోరారు. విషయాన్ని తమ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని కార్యదర్శి వారికి తెలిపారు.

సరస్వతీమాత విగ్రహావిష్కరణ



నర్వ: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం సరస్వతీమాత విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1990–91 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులంతా కలిసి చేపట్టిన విగ్రహావిష్కరణ వేడుకగా చేపట్టారు. అనంతరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. నాటి గురువులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. పూర్వ విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం మధుసూదన్, ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం ఆహుతులను, పూర్వ విద్యార్థులకు జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనివాస్‌రావు, ఖాజా, రమేష్, కొండన్న, మాసన్న, బాల్‌రాజు, రుక్మొద్దీన్, సర్ఫోజీ, అశోక్, అయ్యన్న, చంద్రశేఖర్, నారాయణరెడ్డి, వెంకటయ్య, అనంత్‌రెడ్డి, వడ్డెలింగన్న పాల్గొన్నారు.

మంత్రాలయానికి భక్తుల పాదయాత్ర



మరికల్: చిన్నచింతకుంట మండలం బండర్‌పల్లి వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి శ్రీకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో మంత్రాలయానికి భక్తులు పాదయాత్ర చేపట్టారు. సోమవారం మరికల్‌కు పాదయాత్ర చేరుకోవడంతో ఇక్కడి ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక దత్తాత్రేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

రెండో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల సర్వే పరిశీలన

కొత్తపల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎంపీడీఓ కృష్ణారావు సోమవారం పర్యవేక్షించారు. 2వ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటింటి సర్వే పలు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మించుకునే లబ్ధిదారులకు విడతల వారీగా బిల్లులు మంజూరవుతాయని తెలిపారు. మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఈ నెల 15లోపు నిర్మాణం ప్రారంభించకపోతే ఇందిరమ్మ ఇళ్ల లిస్టు నుంచి తొలగించడం జరుగుతుందని తెలిపారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం



మక్తల్: రైతులకు ఎలాంటి యూరియా కొరత లేకుండా చూస్తామని మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మక్తల్‌లో సింగిల్ విండో కార్యాలయం వ్యవసాయాధికారి మిథున్‌చక్రవర్తి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి తనిఖీ చేశారు. అక్కడ ఉన్న అధికారులను యూరియా కొరత ఏర్పడుతుందా? ఎంత ఉంది? రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొరత ఏర్పడితే తమకు సమాచారం ఇస్తే రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో యూరియాను తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ కార్యదర్శి రాములు, విజయ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతతో ఉండాలి



మక్తల్‌లో ఉమామహేశ్వర ఆలయంలో లక్ష బిల్వార్చన నిర్వహిస్తున్న భక్తులు

మక్తల్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతతో ఉన్నప్పుడే జన్మసార్థకమవుతుందని ఆలయ అర్చకుడు సిద్ధరామయ్య స్వామి అన్నారు. సోమవారం మక్తల్ పట్టణంలో ఉమామహేశ్వర ఆలయంలో 13వ వార్షికోత్సవం సందర్భంగా లక్షబిల్వార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బీకేఆర్ చైర్మన్ బాలక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. అర్చకులు మహేష్, చెన్నబసవ్వస్వామి, శివస్వామి, రాజుల ఆశిరెడ్డి, శ్రీనివాసులు, అనంతకుమార్, కృష్ణయ్య, రాములు, నాగరాజు, ఆంజనేయులు, శ్రీనివాసులు, నాగరాజు, అంజయ్య, అనంతకుమార్, సూర్య, పాపిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బసవేశ్వర ఆలయానికి భక్తుల తాకిడి

నారాయణపేట రూరల్: శ్రావణ సోమవారం సందర్భంగా తెలంగాణ సరిహద్దులోని కాశెబెళగుందిలో వెలసిన శ్రీ బసవేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, మహామంగళహారతి నిర్వహించారు. మధ్యాహ్నం హారికే రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొందరి ఇంటి ఇలవేల్పు కావడంతో అక్కడే పిండి వంటలు చేసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



భక్తులతో కిటకిటలాడుతున్న బసవేశ్వరఆలయం

శైవ క్షేత్రాలలో శ్రావణమాస పూజలు

జిల్లా కేంద్రంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. సింగర్ బేస్ శివలింగేశ్వర స్వామి దేవాలయం, బారంబావి శివాలయం, గాంధీనగర్ శివాలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పంచామృతాభిషేకం, బిల్వార్చన, పుష్పాలంకరణ, మహామంగళ హారతి, పూజలు నిర్వహించారు.

రోడ్డు విస్తరణ తగ్గించాలని సంతకాల సేకరణ

మద్దూరు: పట్టణంలోని పాతబస్టాండ్ నుంచి భాష్యం స్కూల్ మీదుగా చింతల్‌దిన్నె వరకు 70 ఫీట్లు చేపట్టే రోడ్డు విస్తరణ తగ్గించాలని, విస్తరణలో షాపులు ఇళ్లు కోల్పోతున్న వారు సోమవారం పుర కమిషనర్ శ్రీకాంత్‌కు తెలిపారు. రోడ్డు విస్తరణపై అభిప్రాయ సేకరణ నేపథ్యంలో బాధితులు సోమవారం వరకు గడవు కోరిన విషయం తెలిసిందే. దీంతో ఈ రోడ్డు వెంబడి బాధితులందరు కలిసి 30 ఫీట్ల రోడ్డు విస్తరణ చేయాలని సంతకాల సేకరణ చేసి పుర కమిషనర్‌కు అందజేశారు. అవసరమైతే 70 ఫీట్ల రోడ్డును బైపాస్ చేయాలని సూచించారు.



పుర కమిషనర్‌కు అభిప్రాయ సేకరణ పత్రం అందజేస్తున్న రోడ్డు విస్తరణ బాధితులు

కార్యక్రమంలో విస్తరణ బాధితులు అంబర్‌నాథ్, ముస్తాక్, కృష్ణారెడ్డి, గంగాధర్, విజయ్‌కుమార్, శివప్ప, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కోస్గి రూరల్: బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పగటాకుల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనంతరం గృహసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 9వ వార్డులోని 145 పోలింగ్ బూత్ పరిధిలో గడప గడపకు కేంద్ర ప్రభుత్వం పథకాలపై ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు ప్రతాప్‌రెడ్డి, నియోజకవర్గ కో కన్వీనర్ కోటకొండ రాము, మండల అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్, అంజయ్య, బద్రీనాథ్, శ్రీకాంత్, మహేష్ ఉన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలో నాయకులతో కలిసి మహా జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సహకోశాధికారి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు కొండయ్య, నియోజకవర్గ నాయకుడు బల్‌రాంరెడ్డి,



గడప గడపకు ప్రచారం చేస్తున్న నాయకులు

అమర్‌కుమార్ దీక్షిత్, ఉమ్మడి మండల అధ్యక్షుడు నర్సప్ప,కర్నెస్వామి, బీజేవైఎం జిల్లా నాయకుడు మజ్జిగ సురేష్, జయానందరెడ్డి పాల్గొన్నారు.

మరికల్: ప్రభుత్వ మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు మోస పోవద్దని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నర్సన్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో కేంద్ర పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేణుగోపాల్, రమేష్, వెంకటేష్, నిఖిల్, శివకుమార్, రవి, సురేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

బయోపార్కులో మొక్కలు నాటిన విద్యార్థులు

కొత్తపల్లి: మండలంలోని నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మొక్కలను నాటారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బయో పార్కులో జమ్మి, ఉసిరి, సపోటా, మందారం, జాజిమల్లె, బొడ్డు మల్లె, నందివర్ధనం, గులాబీ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా బయో సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఉసిరి, వేప మొక్కల లాభాల గురించి, పండ్ల మొక్కలు బాగా నాటితే పార్కులోకి పక్షులు అనేకం వస్తాయని, వాటికి ఆహారంగా ఉపయోగడుతుందని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్, లాజర్, వేణుగోపాల్, వెంకట్ రాములు, కతలప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.



నిడ్జింత ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

నర్వ: అర్హులైన వారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకుంటుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలీస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దకడ్మూర్‌లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఇళ్లు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు తప్పకుండా నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాఘవేందర్, పంచాయతీ కార్యదర్శి అర్జున్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రామన్‌గౌడ్, గోవిందు, రాజుగౌడ్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



పెద్దకడ్మూర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోస్తున్న అధికారులు, నాయకులు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

మరికల్: కేంద్ర ప్రభుత్వం బీసీలకు వెంటనే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జిల్లా ఓబీసీ చైర్మన్ గొల్ల కృష్ణయ్య అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం బీసీల రిజర్వేషన్ సాధన కోసం మరికల్ మండల నుంచి ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ డిక్లరేషన్ కాకపోవడంతోనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఆలస్యమవుతుందన్నారు. వెంటనే ఈ సమస్యను కేంద్రం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజు, మొగులప్ప, ఆంజనేయులు, మురళి, కృష్ణ, అనంతరావు, నరసింహ, నరేష్, రాములు పాల్గొన్నారు.

మద్దూరు: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 5, 6 తేదీల్లో ఢిల్లీలో



మరికల్ నుంచి బయలుదేరిన బీసీ నాయకులు

జరిగే ధర్నాకు మండలం నుంచి నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షుడు బస్వరాజ్, కాంగ్రెస్ నాయకుడు యాదగిరి తరలివెళ్లారు. ఢిల్లీకి వెళ్లే ప్రత్యేక రైలులో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో కలిసి బయలుదేరినట్లు పేర్కొన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు, రిజర్వేషన్ల సాధన కోసం చేపట్టే ధర్నాకు మద్దతుగా వెళ్తున్నట్లు తెలిపారు.

గ్రామ సమస్యలపై వినతి

మరికల్: మండలంలోని పెద్దచింతకుంట గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని సోమవారం పంచాయతీ కార్యదర్శి స్వప్నకు యువకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యువక మండలి అధ్యక్షుడు దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ చూసినా అపరిశుభ్రత చోటుచేసుకుందన్నారు. వీధిలైట్లు లేక కాలనీలో చీకట్లు కమ్ముకున్నాయన్నారు. చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జాతీయ భావజాల వ్యాప్తికి కృషి

నారాయణపేట రూరల్: దేశంలో జాతీయ భావజాల వ్యాప్తికి ఏబీవీపీ కృషి చేస్తోందని ఆ సంఘం జిల్లా కన్వీనర్ నరేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్వీఎస్ కళాశాలలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా తరుణ్, మహిళా అధ్యక్షురాలిగా రేణుక, కార్యదర్శిగా రవితో పాటు పలువురు సభ్యులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నగర బాధ్యులు సతీష్, వంశీ, మురళి, ఆదర్శ్, అరుణ్, సంతోష్ పాల్గొన్నారు.